## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి..



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మర్రి

తెలకపల్లి, అక్టోబర్ 4 : మండలంలోని బొప్పల్లికి చెందిన బీఎస్పీ పార్టీకి చెందిన యువకులు బుధవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కలిసికట్టుగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేద్దామని కోరారు. చేరిన వారిలో బొప్పల్లికి చెందిన రాముడు, కృష్ణ, దామోదర్, శివ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హన్మంత రావు, ఎంపీపీ మధు, సర్పంచ్ సుల్తాన్ పాల్గొన్నారు.

## 6న సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం

**★ డీఈవో గోవిందరాజులు వెల్లడి**

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 4 : ఈనెల 6వ తేదీన జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సీఎం అల్పాహార పథకాన్ని ఆయా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులచే ప్రారంభించనున్నట్లు డీఈవో గోవిందరాజులు బుధవారం ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్‌లో సంజయ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో 121 విద్యార్థులకు, అచ్చంపేట బాలికల ఉన్నత పాఠశాలలో 300 మంది విద్యార్థులకు, కొల్లాపూర్ నియోజకవర్గంలో పెంట్లవెల్లి మండలం కొండూరు ప్రాథమిక పాఠశాలలో 150 మంది విద్యార్థులకు, కల్వకుర్తి నియోజకవర్గంలో వెల్దండలో ప్రాథమిక పాఠశాలలో 150 విద్యార్థులకు అల్పాహారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో అక్టోబర్ 24వ తేదీ నుంచి ఈ కార్యక్రమం అమలవుతున్నదన్నారు.

## 7న ఉద్యోగమేళా

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 4 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా ఎంప్లాయిమెంట్ ఆధ్వర్యంలో 'క్యూస్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్' హైదరాబాద్‌వారి ద్వారా 200 ఉద్యోగ ఖాళీల భర్తీకి ఈనెల 7వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా జూనియర్ ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్‌సింగ్ ప్రకటనలో తెలిపారు. మన్ననూర్ ఐటీఐ కళాశాలలో ఉద్యోగమేళా ఉంటుందని, అర్హత, ఆసక్తి గల ఐటీఐ, పదో తరగతి ఆపైన చదివిన 18 నుంచి 35 సంవత్సరాలలోపు నిరుద్యోగ అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా హాజరు కావాలని కోరారు.

## రజక సంఘం కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ

తిమ్మాజిపేట, అక్టోబర్ 4 : మండల కేంద్రంలో రజక సంఘం కమ్యూనిటీ హాల్‌కు బుధవారం ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్‌తో కలిసి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, కో ఆప్షన్ సభ్యుడు రజాక్ పాల్గొన్నారు.

## భావిభారత పౌరులుగా ఎదగాలి

బిజినపల్లి, అక్టోబర్ 4 : మండలంలోని వట్టెం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు బూట్లు, సాక్స్, టై, బెల్ట్, బ్యాడ్జెస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు కిష్టమ్మ, రాఘవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోస్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అమృతరెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ కె.స్వామి పాల్గొన్నారు.

## ఇతర పార్టీల మాయమాటలు నమ్మొద్దు

**• జడ్చర్ల ఎమ్మెల్యే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఊర్కొండ, అక్టోబర్ 4 : కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. రైతువేదిక వద్ద ఎంపీపీ రాధ జంగయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించిన బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇతర పార్టీల మాటలు నమ్మొద్దన్నారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులు, షాదీముబారక్ చెక్కులు, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీచైర్మన్ శాంతకుమారి, వైస్‌ఎంపీపీ అరుణకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సీఎం కేసీఆర్



నాగర్‌కర్నూల్‌లో చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



తిమ్మాజీపేటలో చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



తెలకపల్లిలో చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ



తాడూరులో చీరలను అందజేస్తున్న జెడ్పీ సీఈవో

తిమ్మాజిపేట, అక్టోబర్ 4 : డబ్బులున్న వారితో సమానంగా పండుగను పేదలు జరుపుకొనేలా ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ చీరలతో సీఎం కేసీఆర్ పండుగ కానుక అందిస్తున్నారని ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బతుకమ్మ చీరలను మహిళలకు అందజేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బతుకమ్మ పండగకు పూర్వవైభవం తీసుకకొచ్చి మహిళ ఆత్మగౌరవం పెంచిన ఘనత కేసీఆర్‌దన్నారు. తిమ్మాజిపేట పంచాయతీ వద్ద బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కరుణశ్రీ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, ఏపీఎం శ్రీహరి, ఇబ్రహీం పాల్గొన్నారు.

**తెలకపల్లిలో..**

తెలకపల్లి, అక్టోబర్ 4 : సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మధు అన్నారు. మండలంలోని గౌరెడ్డి పల్లిలో బుధవారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి పనులు చేపడుతూనే మరోవైపు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ మురళీమోహన్, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎంపీవో వెంకటయ్య, ఉపసర్పంచ్ కృష్ణ, నిరంజన్ పాల్గొన్నారు.

**కందనూలో...**

కందనూలు, అక్టోబర్ 4 : దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలను బుధవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అందజేశారు. మండలంలోని నల్లవెల్లి, శ్రీపురం, మంతటి, గగ్గలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మహిళలకు చీరల పంపిణీ ప్రారంభించారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లోని బాలింతలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కోటేశ్వర్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



తిమ్మాజీపేటలో స్పోర్ట్స్ కిట్‌ను అందిస్తున్న ప్రజాప్రతినిధులు

స్పోర్ట్స్ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ఉషా రాణి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతా రాంనాయక్ అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్‌కిట్‌ను జిల్లా వ్యాప్తంగా సరఫరా చేశామన్నారు. 24 పంచాయతీల్లో సర్పంచులకు, కార్యదర్శులకు స్పోర్ట్స్ కిట్ అందజేశామని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు.

తిమ్మాజిపేట, అక్టోబర్ 4 : మండలంలో యువకులు ప్రభుత్వం అందిస్తున్న స్పోర్ట్స్ కిట్లను బుధవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి కిట్‌ను యువకులకు అందజేశారు. గ్రామస్థాయి నుంచి క్రీడల్లో రాణించాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కరుణశ్రీ, సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్ ఉన్నారు.

**తాడూరులో..**

తాడూరు, అక్టోబర్ 4 : క్రీడాకారులు



తాడూరులో కిట్‌ను అందజేస్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి

## సైబర్ నేరాలపై అవగాహన కలిగిఉండాలి

**★ సైబర్ క్రైమ్ డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు**



అవగాహన కల్పిస్తున్న సైబర్ డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 4 : ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలపై తమ తల్లిదండ్రులు, ప్రజలకు తెలియజేయాలని డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విశ్వవికాస్ డిగ్రీ కళాశాలలో సైబర్‌క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబర్‌క్రైమ్ డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు పాల్గొని విద్యార్థులు పలు సూచనలు, సలహాలు అందించారు. ఓటీపీ మోసాలు, డెబిట్/క్రెడిట్ కార్డ్ మోసాలు, పెండ్లి సంబంధాలు, బహుమతి, లాటరీ, ఉద్యోగ, తదితరవాపై అవగాహన కల్పించారు. మీరు సైబర్ మోసపోయామని భావిస్తే వెంటనే సైబర్ క్రైమ్స్ హెల్ప్ లైన్ నెం.1930 లేదా 155260, 100 డయల్ చేయాలని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సైబర్‌సెల్ సీఐ శ్రీనివాస్, నాగర్‌కర్నూల్ ఎస్సై రామేశ్వర్‌రెడ్డితోపాటు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఖోఖోలో కందనూలు విద్యార్థుల ప్రతిభ

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 4 : వనపర్తి జిల్లా ఘణపూర్‌లో నిర్వహిస్తున్న 67వ ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా అండర్-17 ఖో-ఖో టోర్నమెంట్ కం సెలెక్షన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా బాలికలు ప్రతిభ కనపరిచి బుధవారం మొదటి బహుమతితో విజయం సాధించారు. బాలురు అండర్-17 ఇయర్స్ ఖో-ఖోలో ప్రతిభ కనబరిచి రెండో బహుమతితో ఉమ్మడి జిల్లాలోనే నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా ఖోఖో ప్లేయర్స్‌ను డీఈవో గోవింద రాజులు అభినందించారు. తిలకించిన జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ పాండు, జిల్లా ఎస్పీసీ కోఆర్డినేటర్ కృష్ణప్రసాద్‌గౌడ్, టీజీపీఈటీఏ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్ ప్రశంసించారు. కార్యక్రమంలో పోల మల్లయ్య, సామా రమేశ్, ప్రకాశ్ పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

NAMASTHE TELANGANA ★ CLASSIFIEDS ★
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-310380-AII

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794